NARAYANA
SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 07 / సంచిక : 01 / ఆగష్టు - 2019 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం


# మీ ఆదరణే స్ఫూర్తి... ఆ ప్రశంసలే మాకు సంతృప్తి...






7వ సంపుటి ప్రారంభం

**వర్తమాన సమాజంలో వైద్యపరంగా నడుస్తున్న సేవల సమాచారాన్ని అదీ, ఇదీ అని కాకుండా దాదాపు. అన్ని రకాల వ్యాధులు మరియు శస్త్ర చికిత్సల గురించి విలువైన సమాచారాన్ని గత 6 సంవత్సరములుగా... నగర, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా అందుబాటులో వుంచి పాఠకులను చైతన్యపరుస్తూ... వైద్య నారాయణం మాసపత్రిక అందరి ప్రోత్సాహంతో 7వ వసంతంలోకి అడుగు పెడుతుంది.**

స్పష్టత, విషయగాడత ఈ పత్రికకు వన్నె తెచ్చాయన్నది సత్యమైతే... ఆయా విభాగాలపై అందించే సమాచారం తీరు ప్రజలను మెప్పించింది. స్టీరియోటైప్ కాకుండా ప్రతి సంచికలోను విభిన్నతను పాటిస్తూ... పాఠకులకు గుర్తుండి పోయింది. అందుకే సమాజంలోని అన్ని వర్గాలవారు వైద్య నారాయణం పత్రికను ఆదరిస్తున్నారు. అదే మాకు పూర్తి సంతృప్తి.

**తెలుసుకుందాం** శీర్షిక ద్వారా అందించే సమాచారం నాలో ఎంతో అవగాహన కల్పింస్తుందని కొందరు అంటే... **ప్రశ్నా సమాధానం** శీర్షిక తెలిపే సందేహ నివృత్తి చాలా బాగున్నాయని కొందరంటారు. **శస్త్ర విజయం, కొత్తబలగం, వైద్యాచార్య, యంత్రబలగం** శీర్షికల వలన వైద్య రంగంలో అందుబాటులో ఉన్న సాంకేతికత, విశిష్టత కలిగిన వైద్యులు నారాయణలో అందుబాటులో ఉన్నట్లు తెలుసుకున్నామని... చికిత్సానంతరం ఇక్కడ అందించే సేవలపై పేషెంట్స్ వెలిబుచ్చే ఆనందం స్పందన ద్వారా తెలుసుకుంటున్నామని మరికొందరంటారు. ఇంత విలువైన సమాచారాన్ని 6 పేజీల రూపంలో ఉచితంగా అందించడం... ఎంతో గొప్ప వ్యవస్థ... ముందస్తు ప్రణాళిక... సామర్థ్యంగల యాజమాన్యం, అంకితభావంగల సిబ్బంధి వుంటేనే సాధ్యపడుతుందని ప్రముఖులు అంటున్నారు. అలాగే గ్రామీణ ప్రజలకు ప్రాధమిక వైద్యసేవలందించే మెడికల్ ప్రాక్టీషనర్స్ సైతం ఈ పత్రిక అందించే సమాచారం మారుమూల ప్రాంత ప్రజలు కూడా చైతన్యవంతులవుతున్నారని అంటున్నారు.

**ప్రేక్షకుల చప్పట్లు కళాకారుడికి ఎంత బలమో పాఠకుల ఆదరణ పత్రిక ఎదుగుదలకు వెన్ను దన్ను. పాఠకులు చూపే ఉత్సాహం మాపై ఎంతో బాధ్యత పెంచింది. పెరుగుతున్న ఆదరణకు తగ్గట్లే సమగ్ర వైద్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు వైద్యనారాయణం మాసపత్రిక ద్వారా వైవిద్యంగా అందిస్తామని తెలుపుతూ... ఆశీస్సులం దిస్తున్న... ప్రజలకు, అధికార ప్రతినిధులకు, ప్రముఖ వైద్య నిపుణులకు కృతజ్ఞతలతో... మీ సేవలో...**


అసోసియేట్ ఎడిటర్
**సి.హెచ్. భాస్కర్ రెడ్డి,** నారాయణ హాస్పిటల్


## వైద్య విజ్ఞాన "సంపత్"లు... ఆయుర్ధాయం పెంచే నిపుణులు...



విద్యాబోధన చేసే గౌరవనీయమైన ఉపాధ్యాయుని కుటుంబంలో జన్మించి. వైద్యవృత్తిని తన లక్ష్యంగా నిర్దేశించుకొని అందుకు తగ్గట్లుగా సన్నద్ధులయ్యారు. 1988లో పాఠశాల చదువు పూర్తిచేసుకొని ఉన్నత విద్యవైపు అడుగులు వేసి ప్రతి పోటీ పరీక్షలో 1వ స్థానంలో నిలుస్తూ... 2006న న్యూరాలజీ విభాగంలో డాక్టర్ పట్టా పొందారు ఎన్. సంపత్ కుమార్ గారు.

**నెరవేరిన కల...**

అవకాశాలను అందిపుచ్చుకుంటూ న్యూరాలజీ నిపుణులుగా ప్రారంభించిన జీవితం ఇక వెనుదిరిగి చూసింది లేదు. ప్రముఖ యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పాఠ్యాంశాలను బోధిస్తూ వేలమంది వైద్య విద్యార్థులకు మార్గనిర్ధేశనంచేస్తూ ఆ విభాగానికే అధిపతిగా మారారు.

**ప్రతిభకు నిదర్శనం...**

నరముల వ్యాధులు వాటి కీలక పరిణామాల గురించి జరిగిన 40 జాతీయ అంతర్జాతీయ సదస్సులలో ముఖ్యులుగా పాల్గొని తమ వాణి వినిపించి అందరి ప్రశంసలందుకున్నారు. ప్రఖ్యాత మెడికల్ కళాశాలల ఆధ్వర్యంలో జరిగిన 16 అవగాహన సదస్సులకు ప్రత్యేక ఆచార్యులుగానూ... 6 సదస్సులకు ఛైర్‌పర్సన్‌గా వుంటూనే బ్రెయిన్ స్ట్రోక్, ఎపిలెప్సీ, పక్షవాతం, అల్జీమర్స్ మరియు పిల్లలలో సంభవించే నరముల వ్యాధులు, మొత్తం శారీరక వ్యవస్థపై నాడీ మండల ప్రభావం ఇలా న్యూరాలజీ, సంబంధిత, విభాగాలపై జాతీయ స్థాయిలో నిర్వహించిన 40 సదస్సులకు ఆహ్వానం అందుకున్న ఘనత సంపత్ గారిది వీరి ఆధ్వర్యంలోనే 12 ఈవెంట్స్ జరగడం, 12 వర్క్ షాపులకు సందానకర్తగా వ్యవహరించడం గమనించాల్సిన విషయం.

**అవార్డులు ఖచ్చితంగా ప్రతిభతోనే..**

ప్రతిష్టాత్మక అవార్డులు దక్కాలంటే ఖచ్చితంగా ప్రతిభతోనే సాధ్యమౌతుంది. ఆ స్థాయి మేధాసంపత్తి ఉందికాబట్టే విశిష్టమైన కొన్ని అవార్డులు... (1986లో ధర్మసంరక్షణ సంస్థ... 1998-2000లో డా॥ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ వారు బెస్ట్ అయిట్‌గోయింగ్ స్టూడెంట్‌గా అవార్డు, 2000-2002 అప్పటి రాష్ట్రపతి దివంగతులు గౌ॥ ఎ.పి.జే. అబ్దుల్ కలాం గారి నుండి ఎక్సలెన్స్ అవార్డు... 2010లో ఉగాది వైద్యరత్న అవార్డు, 2013లో Hi9 చే డాక్టర్స్ అవార్డు, 2015లో అత్యన్నత సేవలకు గాను బెస్ట్ న్యూరాలజీ సర్వీసెస్ అవార్డు, 2019 మెగాసిటీ నవకళావేదిక వారు అందించిన వైద్యశ్రీ అవార్డు... వరల్డ్ హెల్త్ ఆర్గనైజెషన్, వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్‌వారు సంయుక్తంగా అందించిన న్యూరాలజీ కమీషన్ ఆన్ స్ట్రోక్ ఇన్ లా లో బెస్ట్ అవార్డు, 2019లో డాక్టర్స్ డే సందర్భంగా ది ఎకనామిక్స్ టైమ్స్ వారిచే ప్రతిష్టాత్మక ఇన్‌స్పైరింగ్ న్యూరాలజీస్ట్ అవార్డును) సొంతం చేసుకొని... ఇవి కాక మొత్తంగా 13కు పైగా అవార్డులు సాధించి న్యూరాలజీ వైద్యంలో తన ప్రత్యేకతను చాటుకున్నారు.





**నారాయణతోనే ఎక్కువ అనుబంధం :**

సూపర్ విద్యార్థిగా... బెస్ట్ డాక్టర్‌గా అందరి ఆల్ ది బెస్ట్‌లు అందుకుంటున్న డా॥ సంపత్ కుమార్ నారాయణ హాస్పిటల్‌తోనే ఎక్కువ అనుబంధం... అలాగే వైద్య సేవలందించడంలో వీరిది ప్రత్యేక శైలి అని చెప్పవచ్చు. వీరి దగ్గరకు వచ్చే పేషెంట్లకు ఆయన చెప్పేది ఒక్కటే నేనున్నా... మీ అనారోగ్య సమస్య నాకొదలండి దాని సంగతి నేను చూస్తా... మీ పనులు మీరు చేసుకోండి అంటూ పూర్తి బరోసా ఇస్తారు. అక్కడే రోగికి సగం మానసిక వేదన తగ్గుతుంది. అలాగే తగు జాగ్రత్తలు పాటిస్తే ఎలా రుగ్మతుల నుండి బయటపడవచ్చో సంపూర్ణంగా తెలియజేసేవారు. ఈ విధానాలు విస్తృత సేవలే సంపత్ గారిని ప్రశంసించే స్థాయికి తీసుకువెళ్ళాయి. సమాజసేవ మెండుగా వున్న... వీరిని.. విలువలతో అంధించే సేవలే భవిష్యత్తులోనూ.. వైద్య రంగంలో ప్రముఖంగా నిలబెడతాయి.


2వ పేజీలో... క్యాన్సర్ వ్యాధిపై అవగాహణ
3వ పేజీలో... సోరియాసిస్ గురించి తెలుసుకుందాం..
4వ పేజీలో... వైద్యాచార్య శస్త్ర విజయం
5వ పేజీలో... ప్రశ్నా - సమాదానం వ్యాధుల నుండి కాపాడే టీకా
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

# క్యాన్సర్ వ్యాధిపై

## విశ్లేషిస్తూ... వివరణ ఇస్తూ...



# జరిగిన అంతర్జాతీయ స్థాయి అవగాహనా సదస్సు



- క్యాన్సర్ వ్యాధిపై జరిగిన 2వ అంతర్జాతీయ స్థాయి సదస్సు.
- ఇంతక ముందుకంటే ఇప్పుడు క్యాన్సర్ కారణంగా మరణాల సంఖ్య పెరిగింది.
- ముందుగానే వ్యాధిని గుర్తించి క్యాన్సర్ నుండి బయట పడవచ్చు.

**డా॥ సి.వి. రావు,** వైస్ ఛాన్సలర్ డా॥ ఎన్.టి.ఆర్. యూనివర్సిటి

దక్షిణ భారతదేశంలో రెండొవ అంతర్జాతీయ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డిపాళెంలోని నారాయణ నర్సింగ్ కళాశాలలో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన డా॥ ఎన్టీఆర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా॥ సి.వి రావ్ గారు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ గురించి వివరిస్తూ ఇంతకు ముందు కంటే ఇప్పుడు క్యాన్సర్ కారణంగా మరణాల సంఖ్య పెరిగిందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న వైద్య విధానల ద్వారా ముందుగానే వ్యాధిని గుర్తించి, క్యాన్సర్ నుంచి బయట పడవచ్చునని తెలిపారు. ఇందులో స్టాఫ్ నర్సుల పాత్ర కూడా చాలా కీలకమని, వారు డాక్టర్స్‌తో సమానంగా బోధనా పద్ధతుల ద్వారా క్యాన్సర్ వ్యాధి పై అవగాహనను ప్రజల్లోకి తీసుకెళ్ల వచ్చునని తెలిపారు.

ఈ సదస్సు నిర్వాహకురాలు మరియు నారాయణ నర్సింగ్ కళాశాల డీన్ డా॥ ఎస్. ఇందర గారు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సదస్సులో క్యాన్సర్ వ్యాధిపై నర్సుల పాత్ర అనే అంశం గురించి చర్చించాలని, గత సంవత్సర కాలంగా అంతర్జాతీయ ప్రముఖులతోనూ, మన దేశంలోని ప్రఖ్యాతిగాంచిన క్యాన్సర్ నిపుణులతోనూ చర్చించి ఈ సదస్సుకు రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు నారాయణ యాజమాన్యంతోపాటు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, మరియు ఎన్టీఆర్ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.వి రావ్ గార్లు ఇచ్చిన సహకారం మరువలేనిదని తెలిపారు. అన్ని రకాల క్యాన్సర్‌లలో గర్భాశయ సంచి క్యాన్సర్, ఛాతి క్యాన్సర్ అనేవి తరచుగా వస్తాయని, ప్రజల్లో క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించుటకు ఈ సదస్సును నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులో వివిధ దేశాల నుంచి విచ్చేసిన ప్రముఖులు క్యాన్సర్‌ను సృజనాత్మకమైన పద్ధతుల ద్వారా ఎలా నివారించవచ్చు, ఇందులో డాక్టర్లు మాత్రమే కాకుండా నర్సుల పాత్ర ఏమిటి అనే అంశాలను వివరిస్తారని తెలిపారు.

నారాయణ నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ అంతర్జాతీయ సదస్సులో క్యాన్సర్ లక్షణాలను ముందుగా ఎలా గుర్తించాలి, అనే అంశం పై దేశ విదేశాల నుంచి విచ్చేసిన మేధావులు వివరిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో భారతదేశం నుంచే కాక దక్షిణాఫ్రికా, చైనా, కెన్యా దేశాల నుంచి ప్రతినిధులు సుమారు 850 మంది హాజరవుతున్నారు. ఇందులో విదేశాల నుండి 9మంది, ఇతర రాష్ట్రాల నుంచి 236 మంది విచ్చేసినారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కాల్వ కిడను (పి.హెచ్.డి), ఇతియోఫియా (ఆఫ్రికా), డా॥ విన్నె.కె.డబ్ల్యూ (చైనా), డా॥ సతీషా యానకిరి దసప్పశెట్టి, ఇతియోఫియా (ఆఫ్రికా), డా॥ జె.యశోదకృష్ణ (కెన్యా) లు క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తారు. అలాగే ఈ సదస్సులో రొమ్ము స్వీయ పరీక్ష, పాప్‌స్మియర్ చేయు విధానం గురించి తెలియజేస్తారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా ఎ.పి.ఎన్.ఎమ్.సి రిజిస్ట్రార్ డా॥ ఎస్. రాధా రమణశ్రీ గారు విచ్చేసారు. అలాగే నారాయణ వైద్య విద్యాసంస్థల అకడమిక్ కో–ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయకుమార్ గారు, నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్. సతీష్‌కుమార్ గారు, శ్రీనారాయణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జయంతి గారు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ రాజేశ్వరి, వనజకుమారి, కల్పన తదితరుల తోపాటు నర్సింగ్ విద్యార్థినులు, వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు మరియు నర్సింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | **డా॥ చెన్నారెడ్డి లక్ష్మీరాజేష్** |
| స్వస్థలం | : | నెల్లూరు |
| ఎంబీబీఎస్ | : | శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి (1997–2002) |
| ఎం.డి. | : | శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి (2005–2008) |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా మొత్తం 11 సంవత్సరాలు |
| ప్రస్తుతం | : | నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లోని మానసిక వ్యాధుల చికిత్సా విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ |
| ఆసక్తి | : | డి–అడిక్షన్, చైల్డ్ సెకియాట్రి |
| ఎగ్జామినర్ | : | ఇంటర్నల్ పీజీ ఎగ్జామినర్ |
| ప్రచురణ | : | పలు జాతీయ స్థాయి పత్రికలు |
| ప్రసంగం | : | పలు జాతీయ, అంతార్జతీయ సమావేశాల్లో |
| సభ్యత్వం | : | ఇండియన్ సైకియాట్రి సొసైటీ, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సైకియాట్రి. |
| నినాదం | : | "వ్యసన విమోచన సమాజం" |

## నేర్చుకుంటాం... మేమూ అవలంబిస్తాం

# ముగిసిన అంతర్జాతీయ స్థాయి అవగాహన సదస్సు

**విదేశాల నుండి వచ్చిన వైద్య ప్రముఖులతో విజ్ఞానాత్మకంగా నారాయణలో జరిగిన 2వ అంతర్జాతీయ స్థాయి అవగాహన సదస్సు**

- ఇటువంటి కార్యక్రమాన్ని మా దేశంలో జరిగేందుకు కృషిచేస్తాం.
  - డా॥ హజ్వ బీబీ ఫ్లోరెన్ అబ్దుల్లా, లింకన్ యూనివర్శిటీ
- క్రమం తప్పకుండా పాప్‌స్మియర్ అనే పరీక్షను నిర్వహించుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను గుర్తించవచ్చు



దక్షిణ భారతదేశంలో రెండొవ అంతర్జాతీయ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డపాళెంలోని నారాయణ నర్సింగ్ కళాశాలలో ముగిసింది. రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సుకు రెండవ రోజు మలేషియా దేశంలోని లింకన్ యూనివర్శిటీకి చెందిన డా॥ హజ్వ బీబీ ఫ్లోరెన్ అబ్దుల్లా గారు ముఖ్య అతిధిగా విచ్చేసినారు. ఈ సందర్భంగా డా॥ హజ్వ బీబీ ఫ్లోరెన్ అబ్దుల్లా గారు మాట్లాడుతూ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించే కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయం, దీనిపై క్షుణ్ణంగా రెండు రోజుల పాటు వివరించారు. నిజంగా ఇటువంటి సదస్సు మా దేశంలో ఎప్పుడూ జరగలేదు, నెల్లూరులోని నారాయణ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఇంత గొప్ప కార్యక్రమం జరిగేందుకు కృషి చేసినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం. ఈ సదస్సు ద్వారా మేం చాలా నేర్చుకున్నాం, ముఖ్య అతిధిగా మేం విచ్చేసినా కూడా ఈ సూచనలను, ఇటువంటి కార్యక్రమాన్ని మా దేశంలో కూడా అమలు చేసేందుకు కృషి చేస్తాం అని తెలిపారు.

*రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో స్త్రీలలో వచ్చే గర్భాశయ క్యాన్సర్ గురించి వివరిస్తూ 35 సం॥లు పైబడిన మహిళలలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పాప్‌స్మియర్ అనే పరీక్షను నిర్వహించుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను గుర్తించవచ్చునని, అంతేకాకుండా గర్భాశయ క్యాన్సర్ లక్షణాలను, చికిత్సా పద్ధతులను నారాయణ మెడికల్ కళాశాలకు చెందిన డా॥ శాంతి గారు వివరించారు. అలాగే రొమ్ము క్యాన్సర్ పై దక్షిణాఫ్రికా దేశానికి చెందిన కాల్వ కిడను గారు వివరిస్తూ మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం, అలాగే రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, చికిత్స గురించి వివరించారు. హాంకాంగ్ దేశం నుంచి విచ్చేసిన డా॥ విన్నె.కె.డబ్ల్యూ.ఎస్.ఒ గారు క్యాన్సర్ యొక్క దశల గురించి, సాధారణ జీవనశైలిలో ఎదుర్కొనే సమస్యల గురించి వివరించడం జరిగింది. దక్షిణాఫ్రికా దేశం నుంచి విచ్చేసిన డా॥ సతీషా యానకిరి దసప్పశెట్టి గారు క్యాన్సర్‌కు సంబంధించిన వ్యాధి నిరోధక టీకాల గురించి వివరించారు. కెన్యా దేశం నుంచి విచ్చేసిన డా॥ జె.యశోదకృష్ణ గారు క్యాన్సర్ కారణంగా మనిషి యొక్క నడవడికలు తద్వారా ఇతర అనారోగ్య సమస్యలు తదితర అంశాల గురించి వివరించడం జరిగింది.*

ఈ సదస్సు ముగింపు సందర్భంగా నర్సింగ్ కళాశాల డీన్ డా॥ ఎస్. ఇందిర గారు మాట్లాడుతూ ఈ రెండు రోజుల పాటు దేశ, విదేశాలతోపాటు మన రాష్ట్రం నుంచి వచ్చిన 850కి పైగా ప్రతినిధులు క్యాన్సర్ పై ప్రజలకు నర్సుల ద్వారా అవగాహన కల్పించడంతోపాటు క్యాన్సర్ లక్షణాలను కూడా సమాజానికి తెలియజేసే విధంగా ఈ సదస్సు దోహదపడుతుందని అన్నారు.

ఈ ముగింపు కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ ఏజీఎం భాస్కర్ రెడ్డి గారు, శ్రీనారాయణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జయంతి గారు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ రాజేశ్వరి, వనజకుమారి, కల్పన తదితరులతోపాటు నర్సింగ్ విద్యార్థినులు, వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు మరియు నర్సింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

తెలుసుకుందాం..!

## సొరియాసిస్ వ్యాధితో

# చర్మంపై వచ్చే పొట్టురాలడాన్ని పక్కాగా నియంత్రించవచ్చు



డా॥ ఎ. విజయమోహన్ రావు
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
చర్మవ్యాధుల చికిత్సా విభాగం

**ఉండటానికి మన ఒంటి మీదే ఉంటుందిగానీ... చర్మం అనేది ఒక రకంగా సామాజిక అవయవం. అందుకే ఏదైనా తీవ్ర చర్మ వ్యాధి తలెత్తినప్పుడు చాలామంది చుట్టుపక్కల సమాజంతో కలవటానికీ, నలుగురిలో తిరగటానికీ ఇబ్బంది పడుతుంటారు. దూరంగా ఉండిపోతూ, న్యూనతతో, మానసికంగా డిప్రెషన్‌లోకి జారిపోతుంటారు. సొరియాసిస్ విషయంలో ఈ ఇబ్బంది మరింత ఎక్కువ. ఒంటి మీద చర్మం పొలుసులు పొలుసులుగా తయారై పొట్టుపొట్టుగా రాలిపోతుండటం. ఎన్ని చికిత్సలు తీసుకున్నా వస్తూపోతూ దీర్ఘకాలం వేధిస్తుండటం, ఎదుటి వారంతా దీన్నొక అంటువ్యాధిగా అపోహ పడుతూ దూరం జరుగుతుండటం... పరిస్థితిని దుర్భరంగా మారుస్తున్నాయి. అందుకే ప్రపంచ పరిశోధనా రంగం దీనిపై విస్తృత కృషి చేస్తోంది. ఎన్నో రకాల చికిత్సా విధానాలను ఆవిష్కరిస్తుంది.**




### ఎక్కడెక్కడ రావచ్చు ?

సొరియాసిస్ ఒంటి మీద ఎక్కడైనా రావచ్చుగానీ.. మోచేతులు, మోకాళ్ళు, నడుము కింద.. తల మీద ఎక్కువగా కనబడుతుంది. అయితే దీనిలో చాలా రకాలున్నాయి. ఎక్కువ మందిలో ఎర్రటి మచ్చలు వచ్చి వాటి మీద తెల్లటి పొలుసులు ఏర్పడు తుంటాయి దీన్ని "ప్లేక్ సొరియాసిస్" అంటారు. చిన్నపిల్లల్లో రకరకాల ఇన్ఫెక్షన్ల వల్ల చర్మం మీద నీటి బిందువుల్లాంటి పొలుసులతో 'గట్టేట్ సొరియాసిస్' రావచ్చు. వీటితో పోలిస్తే కొంత అరుదే అయినా... ఒళ్లంతా రసిపొక్కులతో విస్తృతంగా వచ్చే 'పశ్చులార్ సొరియాసిస్' ఒంటి మీద చర్మం అంతా ఎర్రగా కందిపోయి పొలుసులుపొలుసులుగా వచ్చే 'ఎరిత్రోడెర్మిక్ సొరియాసిస్'.. ఈ రెండూ కూడా చాలా తీవ్రంగా ఉంటాయి.

### అసలెందుకొస్తుంది ?

తాజా పరిశోధనలన్నీ కూడా... సొరియాసిస్ చాలా వరకూ మనలోని రోగనిరోధక వ్యవస్థ తన పని తీరులో ఎక్కడో పొరబడటం వల్లే వస్తోందని విశ్వసిస్తున్నాయి. అదిలా తప్పుదారి పట్టేందుకు ఎన్నో అంశాలు కారణం కావచ్చు. దాదాపు 30% కేసుల్లో దీనికి జన్యు పరమమైన అంశాలు కారణమవుతున్నాయి. దీనికి తోడు వివిధ వైరస్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు, తీవ్రమైన మానసిక ఒత్తిడి, చల్లటి వాతావరణం, హైబీపికి వాడే ఏసీఈ ఇన్‌హిబిటార్లు, బీటాబ్లాకర్ల వంటి మందులు, డిప్రెషన్ తగ్గేందుకు వాడే లిథియం, మలేరియాకు వాడే క్లోరోక్విన్ మొదలైన మందులు తోడైనా కూడా సొరియాసిస్ మొదలవ్వవచ్చు. కాకపోతే ఇదీ కచ్చితమైన కారణమని చెప్పటం కష్టం. మొత్తానికి సొరియాసిస్ అరంభమవటానికి రోగనిరోధక వ్యవస్థలో ముఖ్యభాగమైన టి-సెల్స్ మన చర్మకణాలతో జరిపే చర్య, ఆ సమయంలో విడుదలయ్యే సైటోకైన్, ఖీమోకైన్ రకం రసాయనాలు మూలం. అందుకే దీనికి చేసే చికిత్సలన్నీ కూడా ఈ రోగ నిరోధక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకునే సాగుతున్నాయి.

### ప్రస్తుత చికిత్సలు :

సొరియాసిస్ కూడా మధుమేహం, హైబీపీల్లాగే దీర్ఘకాలికమైన వ్యాధి, దీన్ని పూర్తిగా నయం చెయ్యలేక పోయినా దీర్ఘకాలం మందులు తీసుకుంటూ నియంత్రణలో ఉంచుకోవచ్చని గుర్తించటం అవసరం. అది ఏ రకం? ఎంత ఎక్కువ భాగం విస్తరించింది ? ఎంత తీవ్రంగా ఉంది ? ఏ ప్రాంతంలో వచ్చింది ? రోగికి ఉన్న ఇతరత్రా సమస్యలేమిటి? తదితర అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని వైద్యులు రకరకాల చికిత్సలు సిఫార్సు చేస్తారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న



చికిత్సలు ప్రధానంగా మూడు రకాలు

1. పైకి రాసుకునే పూత మందులు,
2. ఫోటో థెరపీ,
3. మాత్రలు, ఇంజెక్షన్లు.

### పైపూత :

సాధారణంగా ఒకటి రెండు చోట్ల మచ్చల్లా మొదలైనప్పుడు కోల్‌తార్, స్టిరాయిడ్, శాల్సిలిక్ యాసిడ్ ఆయింట్‌మెంట్ ఇలా కొన్ని రకాల పూత మందులు ఇస్తారు. కొన్నిసార్లు ఆ ప్రాంతంలో ఇంజక్షన్లు కూడా చెయ్యొచ్చు. కోల్‌తార్ అక్కడి కణాలు అసహజంగా విభజన చెందకుండా అడ్డుకుంటూ ఉంటుంది. తల మీద సొరియాసిస్ ఉన్నప్పుడు తగ్గించేందుకు కోల్‌తార్ షాంపూలు ఉన్నాయి.

### ఫోటోథెరపీ :

పైపూత మందులతో తగ్గకున్నా, మచ్చలు ఒంటి మీద బాగా విస్తరించినా అతినీలలోహిత కిరణాలతో చేసే చికిత్స ఉపకరిస్తుంది, ఎండలో నిలబడటం లేదా కృత్రిమంగా యువీలైట్‌తో చేసే "పూవా" థెరపీ.. సైటోకైన్స్‌ను ప్రభావితం చేసి చర్మ కణాల అసహజ పెరుగుదలను అడ్డుకుంటుంది. లేజర్లు కూడా ఇలాగే పనిచేస్తాయి.

### మిశ్రమచికిత్స :

పై పూత మందు రాసుకుని ఫోటోథెరపీ తీసుకోవడం లేదా లోపలికి మందులు తీసుకుని ఫోటోథెరపీ తీసుకోవటం.. ఇలాంటి మిశ్రమ పద్ధతులూ ఉపకరిస్తాయి. వ్యాధి ఒంటి మీద ఎక్కువ వ్యాపించినప్పుడు 3, 4 వారాలపాటు పైకి కోల్‌తార్ రాసుకుని స్నానం చేసి ఎండలో నిలబడడటం వల్ల ఉపయోగం ఉంటుంది. దీన్ని 'గోకర్‌మెన్ రెజీమ్' అంటారు. దీనికోసం 'డెడ్ సీ' ప్రాంతంలో ప్రత్యేకంగా 'సొరియాసిస్ రిసార్ట్‌లు' కూడా ఉన్నాయి. డెడ్ సీ నీటిలో సోడియం, పొటాషియం, బ్రోమిన్ ఎక్కువగా వుంటాయి. కాబట్టి ఆ సముద్రంలో స్నానం చెయ్యటం, ఎండలో నిలబడటం కోసం ఈ రిసార్టు సేవలు పుట్టుకొచ్చాయి. అలాగే లోపలికి సోరలిన్ మాత్రలు వేసుకుని బయటి నుంచి ఫోటోథెరపీ తీసుకోవచ్చు.

మొత్తం మీద ఈ చికిత్సలన్నింటికీ కూడా చాలా పరిమితులున్నాయి వీటితో ఒకసారి తగ్గినా... తిరిగి మళ్లీమళ్లీ సొరియాసిస్ విజృంభిస్తుండటం ఎంతో మందిని బాధిస్తోంది. దాదాపు 50 శాతం మంది రోగులు ఈ చికిత్సల న్నింటితోనూ ఏదో రకంగా అసంతృప్తిగానే ఉంటున్నారు. పైగా ఈ మందులు లివర్, కిడ్నీ, ఎముక మూలుగ వంటి వాటి పై ప్రభావం చూపి వాటిని దెబ్బతీసే ప్రమాదమూ ఉంది. వైద్యుల పర్యవేక్షణలో జాగ్రత్తగా వాడుకుంటే వీటితోనూ మంచి ఫలితాలుంటాయి. కాకపోతే వీటిని దీర్ఘకాలం వాడటానికి లేదు. దీర్ఘకాలిక ఫలితాల నిచ్చే 'బయలాజికల్స్' ఇటీవలి బాగా ప్రాచుర్యంలోకి వస్తున్నాయి. ఐతే ఇవి బాగా ఖర్చుతో కూడిన చికిత్సలు.

### ఎందుకింత మొండిగా..?

మన చర్మం... పైకి ఎప్పుడూ ఒకలాగే కనబడుతున్నా.. నిజానికి పాతబడిపోయిన చర్మకణాలు ఎప్పటికప్పుడు రాలిపోతూ.. కింది నుంచి కొత్త చర్మకణాలు వస్తూనే ఉంటాయి. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ. సాధారణంగా ఒక చర్మం పాతబడి రాలిపోతూ, కింది నుంచి కొత్తచర్మకణం పైకి రావటానికి ఒక నెల సమయం పడుతుంది కానీ సొరియాసిస్ బాధితుల్లో రకరకాల కారణాల వల్ల కణవిభజన చాలా వేగవంతంగా జరిగిపోతూ 3-4 రోజుల్లోనే కింది నుంచి కొత్తచర్మ కణాలు పైకి వచ్చేస్తుంటాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో చర్మ కణాలు పెరిగిపోయి.. అవి పొలుసులు పొలుసులుగా పేరుకుపోతూ... పొట్టుపొట్టుగా రాలుతుంటాయి. ఎర్రగా వాచినట్టై, పైన తెల్లటి పొలుసులు రాలట మన్నది చర్మం మీద అక్కడక్కడ రావచ్చు. కానీ కొంత మందికి శరీరం మొత్తం కూడా రావచ్చు. ప్రభావిత ప్రాంతాలలో దురద, నొప్పి, ఆ ప్రాంతంలో చర్మం పగుళ్లివ్వటం, పుండ్లు పడటం.. వికారంగా తయారవటం వంటి సమస్యలన్నీ చుట్టుముడతాయి. ఇది కేవలం చర్మానికే పరిమితం కాదు. 5-10% మందికి కీళ్లు కూడా ప్రభావితమై (సొరి యాటిక్ ఆర్థ్రైటిస్) కాళ్లూ, చేతులు కదల్చడం, నడక, తమ పనులు తాము చేసుకోవడం కష్టంగా తయారవటం వంటి బాదలూ ఉంటాయి.

### జీవన శైలి మార్పు చేసుకోవాలి

రోగి ఆశావహంగా ఉండాలి, పొగ, మద్యం మానెయ్యాలి, మాంసాహారం తగ్గిస్తే మంచిది, మందుల కారణంగా వస్తుంటే తక్షణం ఆ మందులు మార్పు చేసుకోవాలి, ముఖ్యంగా మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలి, సొరియాసిస్ అంటువ్యాధి కానే కాదు, ఒకరి నుంచి మరొకరికి రాదు, మధుమేహం, హైబీపీల్లాగే ఇది కూడా దీర్ఘకాలిక సమస్య, దీన్ని నియంత్రణలో ఉంచుకోవడం సాధ్యమే, దీనికి రకరకాల చికిత్సా పద్ధతులున్నాయి, అందరికీ ఒకటే చికిత్స పనికిరాదు. ఒత్తిడి కారణంగా సొరియాసిస్ ఉధృతం కావచ్చు, కాబట్టి ఒత్తిడి తగ్గించుకోవడం ముఖ్యం.



శస్త్ర విజయం

# ఫిట్స్ ప్రాణాంతకం కాదు... బయటపడే మార్గం వుంది



డా॥ఎస్.ఎస్. సంపత్ కుమార్
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
న్యూరాలజి విభాగం



డా॥ రావిష్ కెని రాజీవ్
అసిస్టెంట్ ప్రొఫెసర్
న్యూరాలజి విభాగం




డా॥ ఎస్.ఎ సాయి కిరణ్
అసోసియేట్ ప్రొఫెసర్
న్యూరో సర్జరీ విభాగం

* ఎపిలెప్సి సర్జరీలు చాలా క్లిష్టమైనవి, ఎంతో ఖర్చుతో కూడుకున్నవి.
* ఎపిలెప్సి సర్జరీకి అత్యాధునిక వైద్యపరికరాలు, సుశిక్షుతులైన వైద్యులు అవసరము.
* ఎపిలెప్సీ సర్జరీకి అవసరమైన అన్ని వసతులు సుశిక్షుతులైన వైద్యులు నారాయణలో అందుబాటులో వున్నారు.
* క్లిష్టమైన ఎపిలెప్సీ సర్జరీ నారాయణ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అందిచబడుతున్నాయి.



మెదడులో అకస్మాత్తుగా, అసహజంగా వచ్చే ఎలక్ట్రికల్ డిశ్చార్జి ఫిట్స్‌కు దారితీస్తాయి. కాళ్లు, చేతులు కొట్టుకోవడం, స్పృహ కోల్పోవడం, ప్రవర్తన లో మార్పు రావడం వంటి లక్షణాలు ఫిట్స్ వచ్చిన పేషంట్ లో కొంత సమయం వరకు (కొద్ది క్షణాల నుంచి నిమిషాల వరకు) కనబడవచ్చు. కొంతమందిలో బ్లడ్ షుగర్స్ / సోడియం స్థాయిలు పడిపోవటము, మద్యం అకస్మాత్తుగా మానెయ్యటం వంటి కారణాల వలన ఫిట్స్ రావచ్చు. ఈ రోగులలో కారణం గుర్తించి సరైన చికిత్స ఇస్తే ఫిట్స్ మరల రావు. రెండు లేక ఎక్కువ సార్లు ఫిట్స్ వస్తుంటే లేక చాలాసార్లు ఫిట్స్ (ఎపిలెప్టిక్ సీజర్స్) వచ్చే అవకాశం ఉన్నవారికి మూర్ఛవ్యాధి (ఎపిలెప్సి) ఉన్నట్లు గుర్తించటం జరుగుతుంది. బ్రెయిన్ ట్యూమర్, ఇన్ఫెక్షన్, తల గాయాలు, స్ట్రోక్ వలన ఎపిలెప్టిక్ సీజర్స్ వచ్చే అవకాశం ఉంటుంది. కొంతమంది లో పుట్టుకతో వచ్చే కొన్ని మెదడుకు సంబంధించిన రుగ్మతల కారణంగా ఎపిలెప్టిక్ సీజర్స్ వస్తుంటాయి. పుట్టుక సమయంలో ఆక్సిజన్ సరఫరా సరిగా లేక (Birth asphyxia - hypoxic brain injury) మెదడు దెబ్బతినటం వలన కూడా మూర్ఛవ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. కొంత మందిలో ఎపిలెప్సికి కారణం తెలియదు. కనీసం రెండు రకాల ఫిట్స్ మందులు సరైన మోతాదులో తీసుకున్న తరువాత కూడా రెగ్యులర్‌గా ఫిట్స్ వస్తుంటే వారికి డ్రగ్ రెసిస్టెంట్ ఎపిలెప్సి (Intractable seizures) ఉన్నట్లుగా గుర్తించడం జరుగుతుంది. డ్రగ్ రెసిస్టెంట్ ఎపిలెప్సి ఉన్న పేషంట్స్‌లో చాలామందికి ఎపిలెప్సి సర్జరీ ద్వారా మూర్ఛ వ్యాధిని పూర్తిగా నయం చేసే అవకాశం ఉంటుంది. ప్రపంచం మొత్తంలో ఏడు కోట్ల మంది మూర్ఛవ్యాధితో బాధపడుతున్నారు. అందులో 1.2 కోట్లమంది మన దేశంలో ఉన్నారు. వీరిలో 10 లక్షల మందికి సరైన మోతాదులో మందులు వేసుకున్నా రెగ్యులర్ గా ఫిట్స్ (Medically Intractable seizures) వస్తున్నాయి. వీరిలో షుమారు 5 లక్షల మందికి ఎపిలెప్సి సర్జరీ ద్వారా మూర్ఛ వ్యాధిని నయం చేసే అవకాశం ఉంటుంది. ఇంత మందికి ఎపిలెప్సి సర్జరీ ద్వారా నయం చేసే అవకాశం ఉన్నా, మన దేశంలో చాలా కొద్ది ఇన్‌స్టిట్యూట్‌లలో మాత్రమే ఎపిలెప్సి సర్జరీలు చేస్తున్నారు. అత్యాధునిక వైద్య పరికరాలు, ఎపిలెప్సి సర్జరీలో సుశిక్షుతులైన వైద్యులు (న్యూరాలజిస్ట్, రేడియాలజిస్ట్, న్యూరో సర్జన్) మరియు న్యూరో ఫిజియాలజిస్ట్ అవసరం ఉండటం కారణంగా ఎపిలెప్సి సర్జరీలు చాలా ఖర్చుతో కూడుకున్నవి. అందుకే అతి తక్కువ సెంటర్లలో ఈ ఎపిలెప్సి సర్జరీలు జరుగుతున్నవి.






Resected Hippocampus



మూర్ఛ వ్యాధి ఉన్న రోగులలో ఎపిలెప్సి సర్జరీ ఎంత వరకు ఉపయోగపడుతుందో నిర్ధారించిన ఎమ్మారై, వీడియో EEG, Neuro Psychological Assessment, PET CT వంటి చాలా పరీక్షలు అవసరం అవుతుంటాయి. ఇందులో ముఖ్యంగా 3టెస్లా ఎమ్మారై తో మెదడులో ఫిట్స్ కు కారణమైన భాగాన్ని ఖచ్చితంగా చాలా మందిలో గుర్తించే అవకాశం ఉంటుంది. MR Perfusion Study, ASL, T2 Relaxometry, Functional MRI, Diffusion Tensor Imaging వంటి అధునాతన ఎమ్మార్ ఇమేజింగ్ సీక్వెన్సస్ చెయ్యటం చాలా కీలకం. ఎమ్మారై లో మూర్ఛ వ్యాధికి కారణంగా భావిస్తున్న మెదడులోని భాగం ఎంత వరకు ఫిట్స్‌కు కారణమో నిర్ధారించడానికి వీడియో EEG ఉపయోగపడుతుంది. MRI వీడియో EEG లో కూడా మూర్ఛ వ్యాధికి కారణమైన మెదడులోని భాగం పూర్తిగా నిర్ధారించలేని స్థితిలో PET CT ఉపయోగపడుతుంది. అన్ని పరీక్షల ద్వారా మూర్ఛ వ్యాధి కారణం ఖచ్ఛితంగా నిర్ధారించలేకుంటే ఆపరేషన్ చేసి Invasive Monotoring (Depth, Stirp and Grid Electrode Recording) మూర్ఛ వ్యాధికి కారణమైన మెదడులోని భాగమును ఖచ్ఛితంగా గుర్తించవచ్చు.




అవసరమైన పరీక్షలు చేసి, మూర్ఛవ్యాధికి కారణం తెలుసుకోగల్గితే ఎపిలెప్సి సర్జరీ ద్వారా చాలా మందికి మూర్ఛవ్యాధిని నయం చేసే అవకాశం ఉంటుంది. Hemispherotomy, Anteroleteral Temporal lobectomy with amygdalohippocampectomy, vagal nerve stimulation, multiobar resections, temporo parietal disconnection, corpus callosotomy వంటి క్లిష్టమైన ఎపిలెప్సి సర్జరీలు ఈ మూర్ఛవ్యాధి ఉన్న పేషంట్స్‌కు అవసరమవుతుంటాయి. ఎపిలెప్సి సర్జరీలలో ఇంట్రా ఆపరేటివ్ న్యూరోఫిజియలాజికల్ మానిటరింగ్ (IONM) చాలా అవసరము. Strip/Grid Electrodes ఉపయోగించి electro corticography చేసి ఆపరేషన్ సమయంలో మెదడులోని ఏ భాగము మూర్ఛ వ్యాధికి కారణమో నిర్ధారించుకోవచ్చు. న్యూరో నావిగేషన్‌సిస్టం ద్వారా మూర్ఛ వ్యాధికి కారణంగా ఎమ్మారైలో నిర్ధారించి మెదడులోని ప్రదేశాన్ని ఖచ్చితంగా గుర్తించి తొలగించవచ్చు. హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్ ద్వారా అతి సూక్ష్మమైన మెదడులోని రక్తనాళములు మరియు నరములను స్పష్టంగా గుర్తించి ఆపరేషన్ సురక్షితంగా చేయవచ్చు. ఇంత క్లిష్టమైన ఆపరేషన్‌కు లామినర్ ఫ్లో ఉన్న అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ అవసరం. ఆపరేషన్ తరువాత నిరంతరం న్యూరోఅనస్థీషియా టీమ్ పర్యవేక్షణ ఉండే ఐసియూ లో మానిటరింగ్ చెయ్యటము చాలా ముఖ్యం.

ఎపిలెప్సి సర్జరీకి 5 నుండి 10 లక్షల వరకు ఖర్చు అవుతుంది, ఇంత ఖర్చుతో కూడుకున్న ఎపిలెప్సి సర్జరీలు చేయించుకోలేక చాలా మంది మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు. మూర్ఛవ్యాధి వలన బుద్ధి మందగించడం, స్కూల్‌కు వెళ్లలేకపోవడం, అందరిలో కలవలేకపోవడం, విడాకులు వంటి సమస్యలతో సతమతమవుతుంటారు. ఎపిలెప్సి సర్జరీ ద్వారా ఫిట్స్‌ని కంట్రోల్ చేసి వీరి జీవన ప్రమాణాలను ఎంతగానో మెరుగుపరచవచ్చు. ఇంత ఖర్చుతో కూడుకున్న ఎపిలెప్సి సర్జరీలు పేద ప్రజలకు అందించాలనే సదుద్దేశంతో నారాయణ హాస్పిటల్‌లో Comprehensive Epilepsy సెంటర్‌ను ప్రారంభించడం జరిగింది. 3టెస్లా ఎమ్మారై, వీడియో ఈఈజి, ఇంట్రా ఆపరేటివ్ న్యూరో ఫిజియలాజికల్ మానిటర్, న్యూరో నావిగేషన్ సిస్టమ్, హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్, లామినర్ ఫ్లో కలిగిన అల్ట్రా మోడరన్ ఆపరేషన్ థియేటర్, డెడికేటెడ్ న్యూరోసర్జరీ ఐసియూ వంటి ఎపిలెప్సి సర్జరీకి అవసరమైన ఎక్విప్‌మెంట్ మరియు ఫెసిలిటీస్ నారాయణ హాస్పిటల్‌లో ఉన్నాయి. అర్హులైన వారికి డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ ఎపిలెప్సి ఆపరేషన్లను ఉచితంగా నిర్వహిస్తున్నాము.

ప్రశ్న - సమాధానం

# తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



- **తల్లి పాల ఆవశ్యకత గురించి తల్లులకు అవగాహన కలిగించాలి.**
- **తల్లి పాల వలన కలిగే లాభాలను తల్లికి వివరించాలి.**
- **గర్భవతి నుంచి బాలింతగా మారే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**
- **గర్భవతులు పోషక ఆహారము, సమతుల్య ఆహారము తప్పనిసరిగా తీసుకోవాలి.**



**డా॥ కలికి హైమావతి**
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
కాన్పులు మరియు
గర్భకోశవ్యాధుల చికిత్సా విభాగం

### గర్భవతిగా ఉన్నపుడు.....

* రొమ్ములను ఆరోగ్యంగా చూసుకోవాలి, రొమ్ముల పరిమాణము, రొమ్ములపై ఎలాంటి గడ్డలు, రొమ్ముల కొనలు చీలినట్లు ఉండడం తదితర జాగ్రత్తలు పాటించడం రొమ్ముల పరిశుభ్రత మరియు తల్లి పాల వల్ల లాభాలను వివరించాలి.

### బాలింత తీసుకోవలసిన జాగ్రత్తలు

* సాధారణ కాన్పు జరిగిన తర్వాత ఒక గంటకు, సిజేరియన్ కాన్పు తర్వాత 4 నుండి 6 గం॥లకు తల్లి పాలిచ్చేలా చూడాలి.
* మొట్టమొదట వచ్చే తల్లిపాలవలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.
* బిడ్డకు తల్లి పాలిచ్చేముందు, తరువాత కూడా రొమ్ము కొనలను శుభ్రం చేసుకోవాలి.
* తల్లి బిడ్డకు మొదటి 24 గం॥లలో ప్రతి రెండు మూడు గంటలకు ఒకసారి తర్వాత ప్రతి 3-4 గం॥ల వ్యవధిలో ఒకసారి పాలివ్వాలి.
* బిడ్డ ఆరోగ్యం దృష్ట్యా తల్లిపాలు సంపూర్ణంగా లభించుటకు తల్లి పోషకాహారం తీసుకోవడం ముఖ్యం.
* బిడ్డకు ఎప్పుడు ఆకలి వేసినా తల్లి పాలు ఇవ్వాలి.
* బిడ్డకు తల్లి పాలు ఎన్నిసార్లయినా ఇవ్వవచ్చు.

### బిడ్డకు తల్లి పాలు ఇవ్వటానికి (మళ్లీ మళ్లీ) ఎంత సమయం తీసుకోవాలి ?

* 5 నుంచి 10 నిమిషాల సమయం చాలు.
* తల్లి బిడ్డకు పాలు ఇచ్చిన తరువాత బిడ్డను నిలబెట్టునట్లు ఉంచాలి (పడుకోబెట్టకూడదు)
* బిడ్డకు తల్లి ఒక రొమ్ము నుంచి పాలు ఇచ్చిన తరువాత మరియొక రొమ్ము నుంచి పాలు ఇవ్వవలసి వస్తే కొంత విశ్రాంతి అవసరం.
* తల్లి పాలు ఇవ్వటం వల్ల బిడ్డకు, తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుంది.
* బిడ్డకు తల్లి పాలు ఇచ్చేటపుడు తల్లి (రొమ్ము) నిప్పల్ బిడ్డ నోటికి పూర్తిగా అందేలా అందించడం వలన బిడ్డ పాలు ఎక్కువగా తీసుకోవడానికి వీలు కలుగుతుంది. (పాలు ఎక్కువుగా ఉత్పత్తి అగును)
* తల్లి పాలు ఇచ్చేటపుడు బిడ్డ యొక్క చెవి, భుజం మరియు నడుము భాగం ఒకే వైపు ఉండేలా చూసుకోవాలి.
* సిజేరియన్ చేసుకున్న తల్లి పాలు ఇచ్చేటపుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

### తల్లికి పాలు ఒక రోజుకి ఎంత ఉత్పత్తి అవుతుంది ?

* మొదటి 3 రోజుల వరకు సుమారు 100 మి.లీ/24గం॥ మరియు 10వ రోజు నాటికి సుమారు150 మి.లీ/24గం॥ పెరుగతాయి.

### ఎప్పటి వరకు తల్లి పాలు తాగించాలి ?

* 6 నెలల వరకు ఖచ్చితంగా తాగించవలెను
* రెండు సంవత్సరముల వరకు తాగించవచ్చు.
* బిడ్డ ముడు నెలల వయస్సు నుంచి గణ ఆహారం మొదలు పెట్టవచ్చు. అప్పుడు తల్లిపాల ఆవశ్యకత బిడ్డకు కొంతవరకు తగ్గుతుంది.

### తల్లి పాలు ఇచ్చేటపుడు వచ్చే సమస్యలు

* తల్లి పాలు ఇచ్చే సమయంలో ఎదైనా రొమ్ముకు సంబంధించిన వ్యాధి ఉన్నట్లయితే తాత్కాలికంగా పాలు ఇవ్వడం ఆపాలి.
* మానసిక ఒత్తిడి (వేదన) ఉన్నపుడు పాలు సవ్యంగా ఇవ్వలేరు.
* కొన్ని సందర్భములలో తల్లి అనారోగ్యరీత్యా బిడ్డకు తల్లిపాలు రాకపోవడం లేదా సరిపోనప్పుడు పిల్లల డాక్టరు సలహామేరకు వేరే పాలను వాడవలసి వుంటుంది.

### తల్లి పాలు ఇచ్చే సమయంలో చిన్న పిల్లల వైద్యులను సంప్రదించాలి.

* బిడ్డ యొక్క ఎదుగుదల తక్కువగా ఉన్నపుడు
* బిడ్డ పాలు తాగటానికి తాగటానికి మధ్యలో ఏడవడం.
* మూత్ర విసర్జన సరిగా లేక పోవడం.
* మూత్రం రంగు మారడం మరియు తక్కువగా పోవడం.

# టీకా.. వ్యాధుల నుండి కాపాడే రక్షణ కవచం



**డా॥ దొరసానమ్మ**
అసిస్టెంట్ ప్రొఫెసర్
జనరల్ మెడిసిన్ విభాగం

వ్యాధి నిరోధక శక్తి (ఇమ్యూనిటీ)ని పెంపొందించడాన్ని ఇమ్యునైజేషన్ అంటారు. అంటు వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తిని 'వ్యాధి నిరోధకత లేదా ఇమ్యూనిటీ' అంటారు. వ్యాధి నిరోధక శక్తి సహజంగా లేదా కృత్రిమంగా కలుగుతుంది. కృత్రిమ పద్ధతిలో వ్యాక్సిన్ల ద్వారా వివిధ వ్యాధులకు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తారు. ఇమ్యూనిటీ గురించిన అధ్యయనాన్ని "ఇమ్యునాలజీ" అంటారు.

అసలు ఈ ఇమ్యునైజేషన్ అవసరమా..... అవసరమైతే ఎందుకు... అనే విషయం తెలుసుకోవాలి. ఇది పిల్లలున్న ప్రతి తల్లిదండ్రులకు తప్పని సరి. ఇమ్యున్ అనేది ఒక గ్రీకు పదం. రక్షించేది అని అర్థం. జనం ప్రాణాలను రక్షించేందుకు కొన్ని ఏజెన్సీలను నియమించారు. వీరి ద్వారా జరిగే ఈ ప్రక్రియను ఇమ్యునైజేషన్ అంటారు. ఇది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి యాక్టివ్ ఇమ్యునైజేషన్. రెండోది పాసివ్ ఇమ్యునైజేషన్. యాక్టివ్ ఇమ్యునైజేషన్ దీర్ఘకాలిక రక్షణ ఇవ్వగలిగితే, పాసివ్ ఇమ్యునైజేషన్ స్వల్పకాలిక రక్షణ కల్పిస్తుంది.

సంక్రమణ, ప్రేరిపిత వ్యాధులు, కారకాలను ఇమ్యునైజేషన్ గుర్తిస్తుంది. తరువాత శరీరానికి రక్షక వలయంగా పనిచేస్తుంది. తిరిగి అలాంటి వ్యాధులు శరీరానికి సోకకుండా నిరోధిస్తుంది. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి పిల్లలకు వాక్సిన్‌ను ఇప్పించాల్సిందే. వివిధ వ్యాధుల నివారణ, నియంత్రణ కోసం పిల్లలకు ఇమ్యునైజేషన్‌ను నిర్ణయించారు. కొన్ని వ్యాధులు కొంత వయస్సు దాటిన తరువాతనో, కొంత వయస్సు ముందరో వచ్చే అవకాశం ఉంది. శాస్త్రవేత్తలు అందుకు అనుగుణంగానే ఇమ్యునైజేషన్‌ను నిర్ధారించారు. దీని ప్రకారం పుట్టినప్పటి నుండి 16 యేళ్ల వయస్సు వరకూ కూడా ఇమ్యునైజేషన్ ఉంటుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పురపాలక ఆసుపత్రులలో వ్యాక్సినేషన్ లభిస్తాయి. టీకా (వాక్సిన్) అనగా వ్యాధినిరోధకత (ఇమ్యూనిటీ) ని పెంచడానికి వాడే ఒకరకమైన మందు. వాక్సిన్ అనే పదము ఎడ్వర్డ్ జెన్నర్ మశూచిని నివారించడానికి గోమశూచికాన్ని (లాటిన్ భాషలో :::: అంటే గోవు అని అర్థం) వాడటం వల్ల వచ్చింది. ఈ పదాన్ని లూయిస్ పాశ్చర్ మరియు ఇతర శాస్త్రవేత్తలు వాడుకలోకి తీసుకొచ్చారు.



**ఇమ్యునైజేషన్ షెడ్యూల్ : భారతదేశంలోని టీకాల పద్ధతి.**

| క్ర.సం. | వయస్సు | టీకాల పద్ధతి |
|---|---|---|
| 1. | పుట్టుక నుంచి 2 వారాలు | బి.సి.జి, ఒ.పి.వి |
| 2. | 6 వారాలు | ఒ.పి.వి, డి.పి.టి, హెపటైటిస్-బి, హెచ్.ఐ.బి |
| 3. | 10 వారాలు | ఒ.పి.వి, డి.పి.టి, హెపటైటిస్-బి, హెచ్.ఐ.బి |
| 4. | 14 వారాలు | ఒ.పి.వి, డి.పి.టి, హెపటైటిస్-బి, హెచ్.ఐ.బి |
| 5. | 9 నెలలు | ఒ.పి.వి, తట్టు (మీజల్స్) |
| 6. | 1 సం॥ తరువాత | ఆటలమ్మ (చికెన్ పాక్స్) |
| 7. | 15 నెలలు | ఎమ్.ఎమ్.ఆర్ |
| 8. | 18 నెలలు | ఒ.పి.వి, డి.పి.టి, హెచ్.ఐ.బి |
| 9. | 2 సం॥ తరువాత | టైఫాయిడ్ |
| 10. | 5 సం॥ తరువాత | ఒ.పి.వి, డి.పి.టి,హెచ్.ఐ.బి |
| 11. | 10 సం॥ తరువాత | టి.టి |
| 12. | 15-16 సం॥ | టి.టి |

## సెప్టెంబర్ నెలలో నిర్వహించు

# ఉచిత వైద్య శిబిరాల వివరాలు

## సూపర్ స్పెషాలిటీ క్యాంపులు

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | | డాక్టరు / విభాగం | |
|---|---|---|---|---|
| 07/09/19 | కనిగిరి, ప్రకాశం జిల్లా | ఫోన్:7331170054 | ● డా॥ హర్ష, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజి | ● డా॥ ఎస్. రాఘవేంద్ర, నెఫ్రాలజి |
| 14/09/19 | వెంకటగిరి,నెల్లూరుజిల్లా | ఫోన్:7331168827 | ● డా॥ రావిష్ కెని రాజీవ్, న్యూరాలజి | ● డా॥ తిరునవుక్కవసు, యూరాలజి |
| 24/09/19 | ప్రొద్దుటూరు, వైఎస్సార్ కడపజిల్లా | ఫోన్:7331170047 | ● డా॥ వెంకట శివ క్రిష్ణ, కార్డియాలజి | ● డా॥ సునంద, ఎండోక్రైనాలజి |

## అవుట్ రిచ్ క్లినిక్స్

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | విభాగం | డాక్టరు/ స్థలము |
|---|---|---|---|
| 01/09/19 | నాయుడుపేట, నెల్లూరుజిల్లా ఫోన్:7331168823 | కార్డియాలజి | డా॥ ఎం.లక్ష్మీశ్రీనివాస్ కుమార్ M.D. D.M (Cardiology) లక్ష్మీరాం ప్రజా వైద్యశాల,కాళహస్తిరోడ్డు,నాయుడుపేట |
| 07/09/19 | ఆత్మకూరు,నెల్లూరుజిల్లా ఫోన్:7331170047 | నెఫ్రాలజి | డా॥ కె.ప్రవీణ్‌కుమార్ M.D. D.M (Nephrology) వెంకటేశ్వర ప్రజావైద్యశాల,సోమశిలరోడ్డు,ఆత్మకూరు. |
| 15/09/19 | ప్రొద్దుటూరు, వైఎస్సార్ కడపజిల్లా ఫోన్:7331170047 | న్యూరాలజి | డా॥ ఎస్.ఎస్.సంపత్‌కుమార్ M.D. D.M (Neurology) రెయిన్‌బో డయాగ్నస్టిక్ సెంటర్, సూపర్‌మార్కెట్‌రోడ్డు |
| 15/09/19 | నంధ్యాల,కర్నూలుజిల్లా ఫోన్:7331170046 | కార్డియాలజి విభాగం | డా॥ ఎస్.కె. రెడ్డిబాషా M.D. D.M (Cardiology) లోటస్ హాస్పిటల్,సంజీవి నగర్,నంధ్యాల |
| 21/09/19 | సూళ్లూరుపేట, నెల్లూరుజిల్లా | కార్డియోథొరాసిక్ సర్జరీ ఫోన్:7331168823 | డా॥ చుండూరు కోదండపాణిరామానుజదాసుడు M.S. M.ch (CTVS) చక్రపాణి హాస్పిటల్,పోలీస్‌స్టేషన్‌ఎదురు,సూళ్లూరుపేట |

## మల్టీ స్పెషాలిటీ క్యాంపులు

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | | విభాగం |
|---|---|---|---|
| 04/09/19 | కె.ఎస్.అగ్రహారం,ప్రకాశం జిల్లా | ఫోన్:7331168824 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |
| 05/09/19 | ఆరె, చిత్తూరు జిల్లా | ఫోన్:7331170048 | పల్మనాలజి,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 06/09/19 | వల్లేటివారిపాళెం, ప్రకాశంజిల్లా | ఫోన్:7331170053 | జనరల్ మెడిసిన్,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 09/09/19 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-1 | ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 09/09/19 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-2 | ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 11/09/19 | బెస్తపల్లి, వైఎస్సార్ కడపజిల్లా | ఫోన్:7331168823 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |
| 12/09/19 | దిగువపూడి, చిత్తూరు జిల్లా | ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 13/09/19 | గుంటుపల్లి, ప్రకాశంజిల్లా | ఫోన్:7331170053 | పల్మనాలజి, ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 18/09/19 | సత్యవేడు, చిత్తూరుజిల్లా | ఫోన్:7331170054 | జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్స్,ఆప్తమాలజి |
| 19/09/19 | రంగయ్యగుంట,చిత్తూరుజిల్లా | ఫోన్:7331170048 | పల్మనాలజి, ఆప్తమాలజి,ఈ.ఎన్.టి |
| 20/09/19 | చుండి, ప్రకాశంజిల్లా | ఫోన్:7331170053 | జనరల్‌సర్జరీ,ఆర్థోపెడిక్స్,జనరల్ మెడిసిన్ |
| 25/09/19 | ముద్దనూరు, వైఎస్సార్ కడప ఎజిల్లా | ఫోన్:7331168827 | పల్మనాలజి, ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 26/09/19 | అంజూరు, చిత్తూరుజిల్లా | ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ |
| 27/09/19 | పెద్ద ఈర్లపాడు,ప్రకాశంజిల్లా | ఫోన్:7331170053 | జనరల్ మెడిసిన్,ఆప్తమాలజి,ఈ.ఎన్.టి |

## పాఠకులకు... వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార స్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు మా... మీ సమాచార స్రవంతి వృద్ధికి మీరందించే / తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ... మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు స్వయంగా

- ఫోన్
- మెసేజ్
- వాట్స్‌యాప్
- ఈ-మెయిల్ ల

ద్వారా తెలియజేయగలరు

**సి.హెచ్. భాస్కర్ రెడ్డి**
అసోసియేట్ ఎడిటర్,
**వైద్య నారాయణం**
**9490166200**
cbhaskarreddy@narayanamedicalcollege.com

NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం



నారాయణ స్పెషాలిటి హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

పడకలు : 1,440 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 అపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

సంప్రదించవలసిన అధికారులు
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ వై.వి. ప్రభాకర్ (మెడికల్ అడ్మినిస్ట్రేటర్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)

హాస్పిటల్‌లోని విభాగాలు

సూపర్ స్పెషాలిటీలు
* గుండె సంబంధిత వ్యాధుల విభాగం
* గుండె శస్త్రచికిత్సల విభాగం
* మెదడు నరాల చికిత్సల విభాగం
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
* కిడ్నీ వ్యాధుల విభాగం
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
* ఎండో క్రైనాలజి విభాగం
* ఉదరకోశ వ్యాధుల విభాగం
* ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
* ప్లాస్టిక్ సర్జరి విభాగం
* నియోనెటాలజి విభాగం

స్పెషాలిటీలు
* జనరల్ మెడిసిన్ విభాగం
* జనరల్ సర్జరీ విభాగం
* కీళ్ళు, ఎముకల విభాగం
* యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
* చిన్నపిల్లల వ్యాధుల విభాగం
* కంటి వ్యాధుల విభాగం
* శ్వాసకోశవ్యాధుల విభాగం
* చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
* చర్మవ్యాధుల విభాగం
* మానసిక వ్యాధుల విభాగం
* దంత వ్యాధుల విభాగం
* రేడియాలజి విభాగం
* అనస్థీషియా విభాగం